ra Bhoomi Dt 01/07/16.

## మెట్రోరైలు ఎండి ఎన్వీఎస్‌రెడ్డి

# కాలం ఏడాది పొడిగింపు



- **పదవీ విరమణ రోజే గడుపు పెంపు**
- **ఆయన హయాంలో మెట్రో అందుబాటులోకి వచ్చేనా?**

**భూమి బ్యూరో**

హానగరవాసుల చిరకాల స్వప్నమైన
ంగ్ డైరెక్టర్ డా.ఎన్వీఎస్‌రెడ్డి పదవీ
ం పొడిగిస్తూ తెలంగాణ ప్రభుత్వం
కేంద్ర ప్రభుత్వం రంగ ఐఆర్‌ఎస్
వాస్తవానికి ఆయన గురువారం పదవీ
ప్రభుత్వం ఆయనకు గడువు ఇవ్వ
న్ 30 వరకు ఆయన అదే పదవీలో
ం నగరంలోని వివిధ ప్రాంతాల్లో
తంగా పనులు జరుగుతున్న మెట్రో
నలను కూడా ఆయనే తయారు
ం ఒకవైపు చురుకుగా సాగుతుండగా,

బిజీగా ఉండే శివార్లను హైటెక్‌సిటీ, అంతర్జాతీయ విమానాశ్రయంతో అనుసంధానం చేసి మెట్రోరైలు రెండో దశ ప్రతిపాదనలను కూడా ఆయనే సిద్ధం చేస్తున్నారు. మెట్రోరైలు ప్రతిపాదనలు తుది రూపు దాల్చుకున్న 2004లో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఎన్వీఎస్‌రెడ్డికి అదే హోదాల్లో కొనసాగేందుకు వీలుగా ఉత్తర్వులిచ్చారు. ఆ తర్వాత ప్రభుత్వం కూడా వాటినే కొనసాగించింది. ప్రపంచంలో ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో నిర్మిస్తున్న మొట్టమొదటి భారీ ప్రాజెక్టు అయిన మెట్రో రైలు ప్రాజెక్టుకు సంబంధించి ఆర్థిక పరమైన అనేక అంశాలతో పాటు ప్రపంచ స్థాయి అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఇంజనీరింగ్ పనులను సమర్థవంతంగా విజయవంతంగా నిర్వహించినట్లు ప్రభుత్వం పేర్కొంది. మెట్రోరైలు పనులు ఇప్పటి వరకు 63 శాతం వరకు పూర్తయినట్లు, మిగిలిన పనులు కూడా సకాలంలో పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులో తెచ్చేందుకు గాను ఆయన సేవలు అవసరమైనందుకు ఆయన పదవీ కాలాన్ని పొడిగిస్తున్నట్లు ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. వచ్చే సంవత్సరం జూన్ 30వరకు మేనేజింగ్ డైరెక్టర్ పదవీలోనే ఎన్వీఎస్‌రెడ్డి కొనసాగుతున్నపుడే హైదరాబాద్ నగరంలో మెట్రోరైలు ప్రజలకు అందుబాటులోకి వచ్చే అవకాశాలున్నాయి.